ప్రజాశక్తి
శుక్రవారం 23 మే 2025
5
శ్రీ సత్యసాయి

బుక్‌లెట్‌ను విడుదల చేస్తున్న నాయకులు

కార్మిక చట్టాలను కాలరాస్తే సహించం

జులై 9న సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి కార్మికసంఘాల నాయకులు

ప్రజాశక్తి-హిందూపురం

కార్మికులకు ఇబ్బందులు కలిగించే విధంగా ప్రభుత్వాలు వ్యవహరిస్తే సహించే ప్రసక్తే లేదని పలు కార్మిక సంఘాల నాయకులు హెచ్చరించారు. కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు జులై 9వ తేదీన సార్వత్రిక సమ్మె నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని కార్మిక సంఘం నాయకులు కోరారు. ఈ మేరకు గురువారం ఇందుకు సంబంధించిన బుక్ లెట్లను విడుదల చేశారు. అనంతరం కార్మిక సంఘం నాయకులు మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా కార్మికులు కష్టజీవులకు హక్కుగా ఉన్న 44 కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం కొంతమంది బడా కార్పొరేట్ల కోసం నాలుగు లేబర్ కోడ్స్ గా మార్పు చేసి కరోనా సమయంలో పార్లమెంట్ లో చట్టం రూపం లో తీసుకురావడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఉన్న ఈ చట్టాలే కార్మికులకు సక్రమంగా అమలు కావడం లేదని, లేబర్ డిపార్ట్ మెంట్ ను కోరలు పీకేసిన పాముల మాదిరి తయారు చేశారని విమర్శించారు. ఈ పరిస్థితుల్లో కార్మికులను యాజమాన్యాలకు కార్పొరేట్లకు కట్టు బానిసలుగా తయారు చేయాలనే ఉద్దేశంతో ఈ లేబర్ కోడ్స్ తీసుకోవడం జరిగిందన్నారు. కార్పొరేట్ల కోరికల మేరకు ప్రధాని నరేంద్ర మోడీ కార్మికులను బానిసత్వం లేక తీసుకోవడానికి పెద్ద ఎత్తున అన్ని రాష్ట్రాల పైన ఒత్తిడి పెంచుతున్నారని పేర్కొన్నారు. ఆయా సమస్యల పరిష్కారం కోసం జూలై 9వ తేదీ జరుగు దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని ఈ సందర్భంగా అన్ని కార్మిక సంఘాలను కోరారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ పట్టణ కార్యదర్శి మమతమ్మ, యూనియన్ సభ్యులు అలివేలమ్మ, సునీతమ్మ, దిల్షాద్, సుకన్య, నాగదేవి, హసీనా, గాయిత్రి, మెడికల్ రెప్స్ యూనియన్ కార్యదర్శి సుబ్రహ్మణ్యం, రామ్మూర్తి, పట్టణ ఆటో యూనియన్ నాయకులు మోదా సురేష్, రాజు, రాజశేఖర్, ఆర్ ఎల్ ఎఫ్ యూనియన్ కార్యదర్శి లక్ష్మీకాంతం, అధ్యక్షులు జయచంద్ర, టాటా ఏసీ వర్కర్స్ యూనియన్ నాయకులు మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఖరీఫ్ సాగుకు ముందస్తు ఏర్పాట్లేవీ..?

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

ముంగారు వానలు అప్పుడే మొదలయ్యాయి. ఖరీఫ్ సీజన్ ప్రారంభానికి ముందే జిల్లాలో వర్షాలు విస్తారంగా పడుతున్నాయి. పదును అవుతుండటంతో రైతులు దుక్కులు దున్నుకునే పనుల్లో ఉన్నారు. ఇలా పదునులు అయితే విత్తనం విత్తుకునేందుకు అవకాశం ఉంది .అయితే ప్రభుత్వం వైపు నుంచి మాత్రం ముందస్తు. ఏర్పాట్లు జరగలేదు. సాధారణంగా. అయితే ఇప్పటికే. విత్తన పంపిణీ జరగాల్సింది.కానీ ప్రభుత్వం. ఇప్పటి వరకు విత్తన సేకరణ ప్రక్రియనే ప్రారంభించలేదు. ధర నిర్ణయం కూడా సోమవారం జరిగింది. ఇక సేకరణ ,పంపిణీ ఎప్పుడు ప్రారంభమవుతుందన్నది తెలియటం లేదు. ఖరీఫ్ ప్రణాళికను అయితే వ్యవసాయ శాఖ పూర్తి చేసింది.

ఖరీఫ్ వ్యవసాయ ప్రణాళిక

జిల్లాలో ఈ ఖరీఫ్‌లో 8.48 లక్షల ఎకరాల్లో పంటలు సాగవుతాయన్నది లక్ష్యం. ప్రధాన పంట వేరుశనగ 4.49లక్షల ఎకరాల్లో సాగు లక్ష్యంగా ఉంది .ఆముదం 40260 ఎకరాలు ,కంది 1.36లక్షల ఎకరాలు ,వరి 48100 ఎకరాలు, మొక్కజొన్న 36207 ఎకరాలు, పత్తి 1.08 లక్షల ఎకరాలు ఇతర పంటలన్నీ కలిపి ఈ సీజన్ లో 8.48 లక్షల ఎకరాల్లో సాగు చేయాలన్నది లక్ష్యం. ఇందుకు తగ్గట్టు విత్తన ప్రణాలికను ఏప్రిల్ మాసంలోనే.సిద్ధమైంది. అందుకోసం 54 వేల క్వింటాళ్ల విత్తనం అవసరమని అంచన వేశారు .కాని పంపిణీనే ఎప్పుడు అన్నది తెలియటం లేదు.

మేనెలలో విస్తారంగా వర్షాలు

జిల్లాలో మే నెలలో విస్తారంగా వర్షాలు పడ్డాయి. సాధారణ వర్షపాతం 33.1.మిల్లీమీటర్లు అయితే 137.2 మిల్లీమీటర్లు వర్షపాతం నమోదయింది.314 శాతం అధికంగా వర్షపాతం నమోదయింది.

దుక్కి దున్నుతున్న రైతు

అధైర్య పడకండి.. అండగా ఉంటాం

ప్రజాశక్తి-హిందూపురం

వైసిపి కార్యకర్తలు ఎవరు అధైర్య పడాల్సిన అవసరం లేదని, పార్టీ అండగా ఉంటుందని, ఎలాంటి కష్టాలు వచ్చినా ఆదుకుంటామని వైసిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి బాధితులకు హామీ ఇచ్చారు. వైసిపి జిల్లా బూత్ కమిటీ అధ్యక్షులు వాల్మీకి లోకేష్ కుమారుడు అశ్విన్ ఇటీవల విద్యుదాఘాతంతో మృతిచెందాడు. ఈ నేపథ్యంలో బాధితులు గురువారం తాడేపల్లి లోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో హిందూపురం వైసిపి నాయకులు దీపికా వేణు రెడ్డి, గుడ్డంపల్లి వేణు రెడ్డి తదితరులతో పాటు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని కలిశాడు. ఈసందర్భంగా జగన్మోహన్‌రెడ్డి లోకేష్ మాట్లాడారు. అధైర్యపడొద్దని, అండగా ఉంటామని జగన్మోహన్‌రెడ్డి హామీ ఇచ్చినట్లు నియోజకవర్గ ఆ పార్టీ సమన్వయకర్త దీపికా వేణు రెడ్డి తెలిపారు.

లోకేష్ కుటుంబసభ్యుతో వైసిపి అధినేత జగన్ మోహన్ రెడ్డి, చిత్రంలో దీపిక వేణురెడ్డి

యోగా మాసోత్సవం ప్రారంభం

ప్రజాశక్తి-హిందూపురం

యోగాను అభ్యసనం చేయడం ద్వారా పరిపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చని మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు పేర్కొన్నారు. యోగాంధ్రలో భాగంగా పట్టణంలోని పాండురంగ నగర్ లో అంతర్జాతీయ యోగా మాసోత్సవాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యోగా ప్రాధాన్యతను వివరించారు, ఈ కార్యక్రమంలో యోగా కేంద్రం కార్యదర్శి బద్రీనారాయణ, సంయుక్త కార్యదర్శి, మహేంద్ర, బాలాజీ, పీడీ లోక్ నాథ్, మునిసిపల్ అధికారులు, యోగ అభ్యాసకులు పాల్గొన్నారు.

ఎక్సైజ్ అధికారుల సెట్టింగు.. వైన్ షాప్ లోపలే సిట్టింగు...

మద్యం దుకాణంలో మద్యంప్రియులు తాగడానికి ఏర్పాటు చేసిన కుర్చీలు, బెంచీలు

పేరుకే వైన్ షాప్.. నడిచేది బార్ అండ్ రెస్టారెంట్...

ప్రతి బాటిల్ పై రూ.20 అ'ధనం'

ప్రజాశక్తి - చిలమత్తూరు

జాతీయ రహదారి సమీపంలో వైన్ షాప్ పెట్టడమే తప్పని అధికారులు ఓపక్క చెబుతుంటే, ఏకంగా వైన్ షాప్ అండ్ సిట్టింగ్ కూడా ఏర్పాటు చేసి యథేచ్ఛగా నడిపేస్తున్నారు. కొడికొండ చెక్‌పోస్టు వద్ద ఉన్న వైన్ షాపు నిర్వాహకులు మద్యం ప్రియుల నుంచి రూ. 20 అ'ధనం'గా వసూలు చేస్తూ జేబులు నింపుకుంటున్నారు. ఎక్సైజ్ అధికారులు, పోలీసులు నిత్యం అదే దారిలో వెలుతున్నా ఈ మద్యం షాపు వైపు కన్నెత్తి కూడా చూడటం లేదన్న విమర్శలు ఉన్నాయి. వారందరి మూమూళ్లుఆ అ'ధనం'లో భాగమే అన్న ప్రచారం సైతం ఊపందుకుంది.

అధికార పార్టీ పేరు చెబుతూ దందా...

'అమ్మో అది అధికార పార్టీ వారికి చెందిన మద్యం షాపు. దానిపై ఏ అధికారికి ఫిర్యాదు చేసిన ప్రయోజనం లేక పోగా వారు మా పేరు కూడా ఆ నిర్వహకులకి చెబుతారు. ఇక మా పైన వైన్ షాప్ నిర్వాహకులు తిరగబడారు. ఎమ్మార్పీ పై ఎంత అదనంగా తీసుకున్న మాట ఎత్తలేకున్నా'మని పలువురు మద్యం ప్రియులు బహిరంగంగానే చెబుతున్నారు. అదే తరహాలోనే ఎమ్మార్పీ కన్నా ఎక్కువ ధరకు మద్యం విక్రయిస్తున్నా ఎక్సైజ్ అధికారులు నామ మాత్రంగా కూడా పట్టించుకోవడం లేదన్న ఆరోపణలున్నాయి.

నిబంధనలకు పాతర..

సాధారణంగానే కేంద్ర ప్రభుత్వం,రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులలో మద్యం దుకాణాలు జాతీయ రహదారులకు 500 మీటర్లు దూరంగా నిర్వహించాలన్న నిబంధన ఉంది. అయితే దీనిని మున్సిపాలిటీ, పట్టణాల పరిధిలో సడలింపు ఇచ్చినప్పటికి గ్రామీణ ప్రాంతాలలో కఠినంగా అమలు చేయాల్సుంది. అయితే ఇక్కడ శిరా జాతీయ రహదారికి సమీపంలో మద్యం దుకాణమున్నా పట్టించుకునే అధికారులు లేరు. అలాగే ఎమ్మార్పీ ధరకు మించి అమ్మకాలు జరపకూడదు అయితే ఈ నిబంధన కూడా ఇక్కడ అమలు చేయడం లేదు. కోటర్‌పై అదనంగా రూ. 10 నుండి 30 రూపాయల వరుకు వసులు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇక సిట్టింగ్ కు అనుమతులు లేక పోయిన ఏకంగా టేబుళ్లు, కుర్చీలు వేసి దుకాణం ఎదురుగా ఒక పాస్ట్ పుడ్ బండి పెట్టుకొని మద్యందారులకి రెస్టారెంట్ తరహాలో సకల సౌకర్యాలు కల్పించడం వివాదస్పదంగా మారింది. కూటమి ప్రభుత్వంలో ఇలాంటి చట్ట వ్యతిరేక పనులు జరుగుతుండటం అధికారులు వాటిని చూసి చూడనట్లు వ్యవహరించడం చర్చనీయాంశంగా మారింది.

చర్యలు తీసుకుంటాం...

నిబంధనలు ఉల్లంఘించిన మద్య దుకాణం వ్యవహారంపై ఎక్సైజ్ సిఐ లక్ష్మీదుర్గయ్య ని వివరణ కోరగా వైన్ షాప్ లోపలే సిట్టింగ్ కు ఎలాంటి అనుమతులు లేవన్నారు. తనిఖీ చేసి నిబంధలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నట్లు తమ తనిఖీలో తేలితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలు నిర్వహించుకుందాం

వినాయక ఉత్సవ కమిటీ నిర్వాహకులతో జేసీ

ప్రజాశక్తి-హిందూపురం

ప్రశాంత వాతావరణంలో భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలు ప్రతిబింభించే విధంగా వచ్చే వినాయక ఉత్సవాలను జరుపుకుందామని వినాయక ఉత్సవ కమిటీ నిర్వాహకులకు జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ సూచించారు. రానున్న వినాయక పండుగను పురస్కరించుకుని గురువారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో వినాయక ఉత్సవ కమిటీ నిర్వాహకులతో జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా విగ్రహాలు ఏర్పాటు చేయడంలో ఉత్సవ కమిటీ నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ముఖ్యంగా వినాయక విగ్రహాల ఎత్తును 20 అడుగులకు మించి ఉండకుండా చూసుకోవాలన్నారు. విగ్రహాలను మట్టితోనే తయారు చేయించాలని కోరారు. నిమజ్జన సమయంలో లక్షలాది రూపాయలు వెచ్చించి డీజేలు ఏర్పాటు చేయకుండా సాంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా కళాకారులను తీసుకొని ఆదర్శంగా నిలవాలని సూచించారు. ఈ సమావేశంలో తహశీల్దార్ వెంకటేశు, మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు, డిఎస్‌పి మహేష్, సిఐలు రాజగోపాల్ నాయుడు, అబ్దుల్ కరీం, ఆంజనేయులు, జనార్ధన్, ఇతర అధికారులతో పాటు వినాయక ఉత్సవ కమిటీ నిర్వాహకులు విద్యాసాగర్, జీపీకే రాము, ఆదర్శ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వినాయక ఉత్సవ కమిటీ నిర్వహకులతో సమావేశంలో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్

ఎంపిడిఒ బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి-చిలమత్తూరు

మండల ఎంపిడిఒగా కరుణసాగర్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. నంద్యాల జిల్లాలోని కొత్తపల్లి ఎంపిడిఒ కార్యాలయంలో పరిపాలనా అధికారిగా పని చేస్తున్న ఈయన ఇటీవల ఉద్యోగోన్నతి పొందారు. బదిలీపై ఇక్కడికి వచ్చారు. నూతన ఎంపిడిఒకు కార్యాలయ ఉద్యోగులు సాదర స్వాగతం పలికారు. ఎంపిడిఒ మాట్లాడుతూ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలి

కలెక్టర్ టిఎస్. చేతన్

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ చేతన్

ప్రజాశక్తి - పుట్టపర్తి అర్బన్

జిల్లాలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని పరిశ్రమల స్థాపన తోనే జిల్లా ఆర్థిక ప్రగతి సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్ స్పష్టం చేశారు. గురువారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక, ఎక్స్‌పోర్టు కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఇప్పటివరకు పరిశ్రమల స్థాపనకు వచ్చిన సింగల్ డెస్క్ పోర్టల్ అనుమతులపై జిల్లా కలెక్టర్ సమీక్షించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పారిశ్రామిక రంగాన్ని పటిష్టం చేసి మరింత విస్తృత పరిచేందుకు అన్ని అనుబంధ శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కొత్తగా పారిశ్రామిక రంగంలోనికి రావాలనుకునే వారికి ఆర్థిక ప్రోత్సాహాన్ని అందించేలా బ్యాంకర్లు పరిశ్రమల శాఖ సమన్వయ సహకారాలు అందించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో నూతనంగా పరిశ్రమల స్థాపనకు సంబంధించిన 21 యూనిట్లను నిర్దేశించిన గడువులోగా అనుమతులు మంజూరు చేయాలని ఆదేశించారు. అలాగే పరిశ్రమ స్థాపనకు రాయితీలకు సంబంధించి పెట్టుబడి సబ్సిడీ, విద్యుత్ రాయితీ, వడ్డీ రాయితీలకు సంబంధించి 37 దరఖాస్తులకు రాయితీ మంజూరు చేశారు. ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ డిప్యూటీ డైరెక్టర్ మొహమ్మద్ షఫీ విస్తరణ అధికారులు సంజీవరాజు,ఓబులేసు, దుర్గేష్, డిపిఒ సమత, జిల్లా ఉద్యాన శాఖ అధికారి చంద్రశేఖర్, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి శివ రంగ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

చెరువులకు మరమ్మతులు, పునరుద్ధరణ పనులు చేపట్టండి : జిల్లాలో ఉన్న చిన్ననీటిపారుదల చెరువులకు సంబంధించి మరమ్మత్తులు తదితర పునరుద్ధరణ పనులు వెంటనే చేపట్టేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ఇరిగేషన్ మైనర్ ఇరిగేషన్, భూగర్భ జల శాఖ తదితరుల అధికారులతో రిపేర్,రేనోవేషన్, రిస్టోరేషన్, (ఆర్ ఆర్ ఆర్) స్కీం పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శ్రీ సత్య సాయి జిల్లాలో 11 86 చిన్న పెద్ద చెరువులు ఉన్నాయని, సుమారు 83 4 8 6 ఎకరాల ఆయకట్టు ఉన్నట్లు గణాంక వివరాలు ఉన్నందున ముందుగా జిల్లాలో మరమ్మతు, పునరుద్ధరణ చేయాల్సిన ట్యాంకులను గుర్తించి ఎకరాకు ఎంతవరకు అవసరమో ప్రభుత్వ నిబంధనల మేరకు ఖర్చు చేయాలన్నారు. ఆర్‌ఆర్‌ఆర్ స్కీం ద్వారా రాష్ట్ర నిధుల నుండి 40శాతం, కేంద్రం నుండి 60 శాతం నిధులు మంజూరుఅవుతాయన్నారు. ఇదివరకే జిల్లావ్యాప్తంగా మొదటి విడతలో గుర్తించిన 239 చెరువులకు సంబంధించి ట్యాంకుల మరమ్మతులు, పునరుద్ధరణ పనుల కొరకు ప్రతిపాదనల పై జిల్లా కలెక్టర్ పలు విషయాలపై చర్చించారు. ఈ సమావేశంలో మైనర్ ఇరిగేషన్ ఎస్. ఈ. విశ్వనాథరెడ్డి, పెనుగొండ ఈ ఈ గురుమూర్తి, ఈ ఈ సురేంద్ర రెడ్డి, పుట్టపర్తి డిఇ గంగాధర, సైంటిస్ట్ డా.ఎస్ కే యం డి. సర్ తాజ్ బాషా, కేంద్రీయ జల సంఘం ఏడి సిహెచ్ సంజీవ్, తదితరులు పాల్గొన్నారు.

యోగా సాధనతో మానసిక ప్రశాంతత : యోగ సాధన చేయడం వలన మానసిక,శారీరక ప్రశాంతత కలుగుతుందని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పేర్కొన్నారు.గురువారం పుట్టపర్తి గణేష్ సర్కిల్ సమీపంలో మైనార్టీ సాదిఖన నందు గురువారం రెండవ రోజు జిల్లా కలెక్టర్ యోగా కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ ప్రతిరోజు యోగ చేయడం వలన మనిషిలో అనేక లాభాలు కలుగుతాయన్నారు. ఈ నెల 22 నుంచి 27 వరకు మండల స్థాయిలో ప్రత్యేక కార్యక్రమాలు, అవసరమైన శిక్షణ, మాసోత్సవాల ప్రాధాన్యతను వివరించాలన్నారు. 28 నుంచి జూన్ 3 వరకు మండల స్థాయిలో, 4 నుంచి 6 వరకు గ్రామ స్థాయిలో ప్రజలకు శిక్షణ ఇవ్వాలన్నారు. 18, 9 తేదీల్లో యోగాసన పోటీలు నిర్వహించి విజేతలకు ధ్రువీకరణ పత్రాలు ప్రదానం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్. యోగా గురువులు తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై రాజకీయ పార్టీలతో సమావేశం

ప్రజాశక్తి-హిందూపురం

హిందూపురం నియోజకవర్గ వ్యాప్తంగా పోలింగ్ కేంద్రాలలో 1300 పైగా ఉన్న ఓటర్ల పోలింగ్ కేంద్రాలను విభజించి కొత్త పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటరు జాబితా సవరణ, నూతన పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై నియోజక వర్గ ఎన్నికల అధికారి, జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛందంగా ప్రతి ఒక్కరూ ఓటర్ కార్డుకు ఆధార్ అనుసంధానం చేసుకోవాలని సూచించారు. 18 ఏళ్ల నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని, ఓటరు నమోదుకు ఫారం-6, ఓటు తొలగింపునకు ఫారం -7, సవరణలకు ఫారం-8 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు. అలాగే ప్రతి ట్రాన్స్ జెండర్ ఓటరుగా నమోదు చేసుకోవాలని తెలియజేశారు. రాజకీయ నేతలకు సంబంధించిన విద్యా సంస్థల్లో పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఆటోనగర్ వాసుల కోసం ఆర్‌టిఒ, బాలికల గురుకుల పాఠశాలలో పోలింగ్ బూత్ లను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. నూతన పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, ఓటర్ ఆధార్ అనుసంధాలపై రాజకీయ పార్టీల నాయకులు అంగీకరించారు. ఈ సమావేశంలో తహశీల్దార్ వెంకటేశు, లేపాక్షి తహశీల్దార్ సౌజన్య లక్ష్మి, మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు, డిప్యూటీ తహశీల్దార్ మైనుద్దీన్, ఎన్నికల సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ రెడ్డి, మండల ఆర్ఐ అమరేంద్ర, రెవెన్యూ సిబ్బంది, ఎన్నికల సిబ్బంది, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న అధికారులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు

సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారులు

సీజనల్ వ్యాధులపై అవగాహన

ప్రజాశక్తి-పుట్టపర్తి క్రైమ్

పట్టణంలోని గోకులం సుబ్బమ్మనగర్‌లో గురువారం సామాజిక ఆరోగ్య అధికారి నగేష్, డిటిసి సూపర్వైజర్ అబీద్‌బాషా సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. అతిసార లక్షణాలు, ఆ జబ్బు బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. క్షయ(టిబి) వ్యాధిని ఏ మాత్రం నిర్లక్ష్యం చేయరాదన్నారు. అలాగే వ్యాధి లక్షణాలు, చికిత్స గురించి వివరించారు. క్షయ వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వం ఉచిత వైద్యంతో పాటు పౌష్టికాహారం కోసం నెలకు రూ. 6వేలు ఇస్తారని తెలిపారు. ప్రతి ఒక్కరూ డ్రైడే ఫ్రైడే పాటించి జ్వరాల బారిన పడకుండా ఉండాల న్నారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించి ఆరోగ్య వంతమైన జీవనం సాగించాలని సూచిం చారు. కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త సుహాసిని, ఆశా కార్యకర్త అమృత, తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎఐఎస్ఎఫ్ నాయకులు

నిబంధనలు పాటించని

పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-కదిరి టౌన్

నిబంధనలు పాటించని విద్యా సంస్థలపై చర్యలు తీసు కోవాలని ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మహేంద్ర డిమాండ్ చేశారు. పట్టణంలో గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ముందస్తు అడ్మిషన్లు చేపట్టడం, పాఠశాలలోనే యూనిఫారం, బుక్స్, తదితర విద్యాసామగ్రి విక్రయిం చడం, అధిక ఫీజులు వసూలు చేస్తున్న కార్పొరేట్, ప్రయివేట్ విద్యాసంస్థలపై అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్వహి స్తున్న విద్యాసంస్థల గుర్తింపును రద్దు చేయాలని, లేనిచో డిఇఒ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. సమావేశంలో నాయకులు మహేష్‌నాయక్, సాయికుమార్, సాయిప్రదీప్, వంశీ, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు..

మున్సిపాలిటీ వాహనాలు ప్రారంభం

ప్రజాశక్తి-కదిరి టౌన్

మున్సిపాలిటీలో పారిశుధ్య నిర్వహణలో భాగంగా కొత్తగా కొనుగోలు చేసిన 2 ట్రాక్టర్లు, 50 చెత్త తరలింపు బండ్లను గురు వారం మున్సిపల్ ఛైర్‌పర్సన్ కెఎస్. దిల్షాద్ ఉన్నీసా, వైస్ ఛైర్‌పర్సన్లు సుధారాణి బాబయ్య, రాజశేఖర్ ఆచారి ప్రారంభించారు. వారు మాట్లాడుతూ మున్సిపాలిటీని శుభ్రంగా ఉంచేందుకు ఈ వాహనాలను కొనుగోలు చేశామన్నారు. మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో నడిపేందుకు ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ సహకారంతో తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కిరణ్‌కుమార్, అధికారులు, కౌన్సిలర్లు, టిడిపి నాయకులు, పారిశుధ్య కార్మికులు, పాల్గొన్నారు.

మున్సిపాలిటీ వాహనాలను ప్రారంభిస్తున్న ఛైర్‌పర్సన్, వైస్ ఛైర్మన్లు

టిడిపి మండల కన్వీనర్‌గా బాలకృష్ణ చౌదరి

ప్రజాశక్తి-గోరంట్ల

మండల టిడిపి నూతన కన్వీనర్‌గా బాలకృష్ణ చౌదరి ఎంపికయ్యారు. ఆయన మాట్లాడుతూ తనకు ఈ అవకాశం ఇచ్చిన మంత్రి సవితకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేలా తనవంతుగా కృషి చేస్తానని తెలిపారు. అనంతరం బాలకృష్ణచౌదరికి మండలంలోని పలువురు నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు.

రేపు పుట్టపర్తిలో జిల్లా మహానాడు

ఈ నెల 24వ తేదీ పుట్టపర్తిలో జిల్లా స్థాయి మినీ మహానాడు నిర్వహిస్తున్నట్లు టిడిపి మండల కన్వీనర్ బాలకృష్ణచౌదరి తెలిపారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణులతో సమావేశం నిర్వహించారు. బాలకృష్ణ మాట్లాడుతూ పుట్టపర్తిలో నిర్వహించే జిల్లా స్థాయి మినీ మహానాడుకు మండల వ్యాప్తంగా టిడిపి శ్రేణులు, అభిమానులు పెద్దఎత్తున తరలివెళ్లి జయప్రదం చేయాలని కోరా రు. సమావేశంలో నాయకులు సోమశేఖర్, నిమ్మల శ్రీధర్, నరేష్, ఉత్తమ్‌రెడ్డి, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభా పురస్కారాలకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి-మడకశిర

అమరాపురం మండలంలో ప్రభుత్వ విద్యాసంస్థల్లో పదో తరగతి, ఇంటర్ చదివి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులు 'సిద్ధార్థ గౌతమ బుద్ధ' ప్రతిభా పురస్కారం కోసం దరఖాస్తు చేసుకోవాలని డిహెచ్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎంఆర్ హనుమంతు తెలిపారు. ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమంలో పాల్గొనాలని కోరుతూ గురువారం ఎ.నారాయణప్ప అమరాపురం ఇన్‌ఛార్జి ఎంఇఒ రాఘవయ్యకు ఆహ్వాన పత్రిక అందజేశారు. జూన్ 9వ తేదీ పట్టణంలోని డిహెచ్‌పిఎస్ కార్యాలయంలో ముఖ్యఅతిథి డాక్టర్ ఎన్.రఘువీరారెడ్డి, ఆదిజాంభవ పీఠాధిపతి ఓంకారస్వామి విద్యార్థులకు పురస్కారాలు ప్రదానం చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో తిమ్మప్ప, సురేష్, ఇదయతుల్లా, తిప్పయ్య, ప్రసాద్, శివ, మల్లికార్జున పాల్గొన్నారు.

సజావుగా మ్యాథ్స్ పరీక్ష

ప్రజాశక్తి-నల్లమాడ

పదో తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల్లో భాగంగా గురువారం కొత్తచెరువులో నిర్వహించిన మ్యాథ్స్ పరీక్ష సజావుగా జరిగింది. ఈ పరీక్షకు 53 మంది విద్యార్థులు హాజరు కాగా 13 మంది గైర్హాజరైనట్లు విద్యాశాఖ అధికారులు తెలిపారు. పరీక్ష కేంద్రాన్ని స్క్వాడ్ చిన్నకృష్ణారెడ్డి తనిఖీ చేశారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

ప్రజాశక్తి- తాడిమర్రి

స్థానిక జడ్పీ హైస్కూల్‌లో గురువారం అధికారులు యోగా కార్యక్రమం నిర్వహించారు. ఎంపిడిఒ వెంకట రంగారావు, తహశీల్దార్ భాస్కర్ రెడ్డి, ఎంఇఒ కృష్ణమోహన్, ఎపిఒ అనిల్ కుమార్ రెడ్డి, విజయ్‌శేఖర్‌నాయుడు పాల్గొనగా ఎంపిడిఒ కార్యాలయ ఏవో నాగేంద్రప్రసాద్ యోగాసనాలు వేయించారు. ఈ కార్యక్రమం జూన్ 21వ తేదీ వరకూ కొనసాగుతుందని, ప్రతి ఒక్కరూ వినియోగిం చుకొని ఆరోగ్యాన్ని మెరుగురుచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో రెవెన్యూ, ఉపాధి, ఇతర శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

తాడిమర్రి హైస్కూల్ ఆవరణలో యోగా చేస్తున్న అధికారులు

ఎండియు వ్యవస్థను కొనసాగించాలని వినతి

ప్రజాశక్తి-పెనుకొండ

ఎండియు వ్యవస్థను రద్దు చేయాలన్న నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం వ్యకాసం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆర్‌డిఒ ఆనంద్ కుమార్‌కు వినతిపత్రం ఇచ్చారు. నాయకులు మాట్లాడుతూ నిర్వహణ లోపాలను సరిదిద్ది ఎండియు వ్యవస్థను మెరుగుపరచి, అవినీతికి తావు లేకుండా రేషన్‌కార్డుదారులకు సరుకులు పంపిణీ చేయాలన్నారు. నూతన రేషన్‌కార్డులు, కార్డులో మార్పులు, చేర్పులు, తొలగింపుల ప్రక్రియలో డబ్బులు, నిబంధనలు, ఆంక్షల పేరుతో పేదలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. దరఖాస్తు ప్రక్రియను సరళతరం చేయాలన్నారు. నగర పంచాయతీలో నెల రోజుల నుంచి జనన ధ్రువీకరణ పత్రాల కోసం వందల సంఖ్యలో దరఖాస్తులు పేరుకుపోయాయని, వాటి పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో వ్యకాసం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న, సభ్యులు నారాయణ, వెంకటరాముడు, బెస్త కిష్టప్ప, కంచి శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఆర్‌డిఒ ఆనంద్‌కుమార్‌కు వినతి పత్రం ఇస్తున్న వ్యకాసం నాయకులు

'ఉపాధి' కూలీలలకు వేతనాలు చెల్లించాలి

ప్రజాశక్తి-రొద్దం

ఉపాధి హామీ కూలీలకు బకాయి వేతనాలు చెల్లించాలని వ్యవ సాయ కార్మిక సంఘం నాయ కులు డిమాండ్ చేశారు. వ్యకాసం నాయకులు గురువారం మండలంలోని లోచర్ల పంచాయతీలో ఉపాధి హామీ పనులు జరుగుతున్న ప్రదేశా నికి వెళ్లారు. వారితో ఉపాధి కూలీలు మాట్లాడుతూ ప్రతి జాబ్‌కార్డుకు గడ్డపార, గంప, పనిముట్లు, కిట్లు, ప్లే స్లిప్పులు ఇవ్వాలన్నారు. అలాగే 5 కిలోమీటర్ల దూరం ఉన్న పని ప్రదేశానికి రానూ, పోనూ రవాణా ఛార్జీలు, గడ్డపార పదును పెట్టడానికి అయ్యే ఖర్చును చెల్లించాలని కోరారు. ముఖ్యంగా పని ప్రదేశంలో నీడ, మజ్జిగ, తదితర సౌకర్యాలు కల్పించా లని కోరారు. అనంతరం వారు బూచెర్ల, రాచూరు గ్రామాలకు వెళ్లి ఉపాధి కూలీలతో మాట్లాడారు. నాయకులు మాట్లాడు తూ సమస్యల పరిష్కారం కోసం కూలీలు సంఘటితంగా ఐక్యంగా కలిసి పోరాడాలని పిలుపునిచ్చారు. అలాగే కూలీలతో సంఘం సభ్యత్వం కట్టించుకొని సభ్యులుగా చేర్చుకోను న్నట్లు తెలిపారు. కూలీలకు బకాయి వేతనాలు, పనిముట్లు, రసీదులు, రవాణా ఛార్జీలు, సమ్మర్ అల వెన్సలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు నారాయణ, కూలీలు పాల్గొన్నారు.

'ఉపాధి' కూలీల సమస్యలు తెలుసుకుంటున్న వ్యకాసం నాయకులు

పైలేరియాపై అవగాహన

ప్రజాశక్తి-ముదిగుబ్బ

మండలంలోని మలకవేముల పిహెచ్‌సి పరిధిలోని యనముల వారిపల్లిలో గురువారం డిప్యూటీ డిఎంహెచ్ఒ డాక్టర్. నాగేంద్ర నాయక్, ఎస్‌యుఒ దేవ్లానాయక్, ఎంపిహెచ్ఇఒ వేణుగోపాల్‌రెడ్డి, సూపర్వైజర్లు శశిధర్, రవిశంకర్ ఆధ్వర్యంలో వైద్యసిబ్బంది గురువారం రాత్రి పైలేరియా నిర్ధారణకు ప్రజల నుంచి రక్తపూతలు సేకరించారు. వారు మాట్లాడుతూ దోమలు ఎక్కువగా సంచరించే సమయాల్లో(రాత్రి) బయటకు వెళ్లకూడదని, దోమకాటుకు గురికాకుండా పొడవుగా ఉండే దుస్తులు ధరించాలని, దోమతెరలు ఉపయోగించాలని సూచించారు. ఇంటి పరిసరాలతో పాటు పాతటైర్లు, రుబ్బురోళ్లు, పనికిరాని వస్తువుల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడే పాటించాలని సూచించారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్స్ నరేంద్రరెడ్డి, రామచంద్ర, దేశేనాయక్, బాలాజీనాయక్, మున్నా, మస్తాన్‌వలి, శ్రీనివాసరెడ్డి, హరినాథ్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి సచివాలయ ఎఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

యనములవారిపల్లిలో రక్తపూతలు సేకరిస్తున్న వైద్య సిబ్బంది

'ఉపాధి' పనుల్లో యంత్రాలు ఉపయోగించలేదు : ఎపిడి

ప్రజాశక్తి-ఓబుళదేవరచెరువు

మండలంలోని వెంకటాపురం గ్రామపంచాయితీ పరిధిలో చేపట్టిన ఫారం పాండ్ పనుల్లో ఎటువంటి యంత్రాలు ఉపయోగించలేదని ఎపిడి బి.జ్యోతి స్పష్టం చేశారు. ఆమె గురువారం క్షేత్రస్థాయిలో పర్యటించినప్పుడు ఉపాధి హామీ పని ప్రదేశంలో పెద్ద సంఖ్యలో గ్రామ వికాస శ్రామికులు ఫారం పాండ్ పనులు చేస్తున్నట్లు తెలిపారు. ఫారం పాండ్ పనులను మొదటి నుంచి తామే చేస్తున్నామని, ఎటువంటి యంత్రాలను వినియోగించలేదని శ్రామికులు ఎపిడికి రాతపూర్వకంగా తెలిపారు. అనంతరం స్థానిక ఎంపీడీవో కార్యాలయం లో జరిగిన ఉపాధి పనుల సమీక్షలో ఎంపీడీవో రాబర్ట్ విల్సన్‌తో కలిసి ఎపిడి పాల్గొని సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం మేరకు పనుల్లో గ్రామ వికాస శ్రామికులు పాల్గొనేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రతి గ్రామ పంచాయతీలో తప్పనిసరిగా 25 ఫారం పాండ్లు తవ్వించడానికి కృషి చేయాలని ఆదేశించారు. సమావేశంలో ఎపిఒ మంజుల, ఈసి షేక్షావలి, ఏపీడీ అసిస్టెంట్ మనోహర్, టిఎలు సాయినాథరెడ్డి, లక్ష్మీకాంతరెడ్డి, ఆంజనేయులు, ఈశ్వరరెడ్డి, జయరామ్, ఎఫ్ఏలు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులను పరిశీలిస్తున్న ఎపిడి జ్యోతి

వైసిపి మండల కన్వీనర్ లక్ష్మీపతిరెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

వైసిపి మండల కన్వీనర్‌గా లక్ష్మీపతిరెడ్డి

ప్రజాశక్తి-ఓబుళదేవరచెరువు

వైసిపి మండల కన్వీనర్‌గా లక్ష్మీపతిరెడ్డిని నియమించారు. లక్ష్మీపతిరెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి పార్టీ మండల కన్వీనర్‌గా నియమించిన మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి, పార్టీ అధినేత జగన్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో పార్టీ బలోపేతానికి శాయ శక్తులా కృషి చేస్తానని, అందర్నీ కలుపుకొనిపోతానని తెలిపారు. నూతన కన్వీనర్ లక్ష్మీపతిరెడ్డికు మండల నాయకులు పూలమాలలు వేసి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో షామీర్‌బాషా, సర్పంచులు రంగారెడ్డి, గోవిందు, కోళ్ల కృష్ణారెడ్డి, రామచంద్రారెడ్డి, భాస్కర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా జిల్లా మినీ మహానాడు ఏర్పాట్లు

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్

ఈ నెల 24వ తేదీ మామిళ్లకుంట క్రాస్ సమీపంలోని ఇండస్ట్రియల్ పార్క్‌లో టిడిపి జిల్లా స్థాయి మినీ మహానాడుకు ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఏర్పాట్లను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. ఏర్పాట్లను గురువారం ఎంపి పార్థసారథి, జిల్లా టిడిపి నాయకులు పరిశీలించారు. మినీ మహానాడుకు పార్టీ జిల్లా అధ్యక్షునితో పాటు ఎంపి, జిల్లాలోని ఏడుగురు ఎమ్మెల్యేలు, టిడిపి అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, స్టోర్ డీలర్లు, అభిమానులు పెద్దఎత్తున హాజరై విజయవంతం చేయాలని టిడిపి నాయకులు కోరారు.

సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్షలో 'శ్రీజ్ఞానసాయి' విజయకేతనం

ప్రజాశక్తి-ఓబుళదేవరచెరువు

సైనిక్ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో స్థానిక శ్రీజ్ఞానసాయి విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు విజయఢంకా మోగించారు. ఐదో తరగతి చదువుతున్న విద్యార్థులకు సుజనారెడ్డి, హేమావతి, దేవనాథ్, ప్రణీత్‌నాయక్ అకడమిక్ సిలబస్‌తో పాటు సైనిక్ స్కూల్, నవోదయ ప్రవేశపరీక్షకు సంబంధించిన సిలబస్‌లో కూడా ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చారు. దీంతో సైనిక్ స్కూల్‌లో ప్రవేశానికి నలుగురు విద్యార్థులు అర్హత సాధించారని కరస్పాండెంట్ క్రిష్ణమోహన్‌రెడ్డి తెలిపారు. విద్యార్థులను ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు, అభినందించారు.

సైనిక్ స్కూల్‌కు అర్హత సాధించిన శ్రీజ్ఞానసాయి విద్యానికేతన్‌విద్యార్థులు

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

ప్రజలకు మెరుగైన సేవలందించాలి

అధికారులకు ఎమ్మెల్యే కందికుంట సూచన

ప్రజాశక్తి-కదిరి అర్బన్

వృత్తిని దైవంగా భావించి ప్రజల అవసరాలను గుర్తించి వారికి మెరుగైన సేవలు అందించడమే మనందరి ధ్యేయమని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ సూచించారు. పట్టణంలోని మున్సిపల్ కౌన్సిల్ హాలులో గురువారం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కందికుంట హాజరయ్యారు. ఆర్‌డిఒ వివిఎస్.శర్మ, మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్ సమక్షంలో వివిధ శాఖల అధికారులతో పలు అంశాలపై చర్చించారు. నియోజకవర్గ అభివృద్ధికి అందరూ సహకరించాలని కోరారు. సమావేశంలో నియోజకవర్గ పరిధిలోని వివిధ శాఖల మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

బదిలీల్లో అసంబద్ధాలను తొలగించాలి : యుటిఎఫ్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

ఉమ్మడి అనంతపురం జిల్లాలో జరుగుతున్న ఉపాధ్యాయుల బదిలీల్లో నెలకొన్న అసంబద్ధాలను యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గోవిందరాజులు, లింగమయ్య డిమాండ్ చేశారు. ఈమేరకు స్థానిక కార్యాలయంలో డిఇఒ ప్రసాద్‌బాబుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రేట్-2 ప్రధానోపాధ్యాయుల అడక్వీసీ ప్రకటించిన తర్వాత గ్రేట్-2 ప్రధానోపాధ్యాయుల ప్రమోషన్లను జరపాలన్నారు. అదేవిధంగా సీనియార్టీ జాబితాలోని అసంబద్ధాలను తొలగించాలని, పాఠశాల సహాయకుల ప్రమోషన్లలో అన్ని కేటగిరీలు, సబ్జెక్టులు, మేనేజర్ మేనేజ్మెంట్ల వారిగా అడక్వీసీ ప్రకటించిన తర్వాత సీనియారిటీ జాబితాలోని అసంబద్ధాలను తొలగించి ప్రమోషన్స్ ఇవ్వాలన్నారు.

ఆర్థిక ఇబ్బందులతోనే వెంకటేష్ ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి-అనంతపురం

మనుషుల ప్రాణాలతో రాజకీయ చేయొద్దని ఇటీవల ఆత్మహత్యాయత్నం చేసిన టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షుడు వెంకటేష్ సోదరుడు సాకే శేఖర్ అన్నారు. మంగళవారం అనంతపురంలో నిర్వహించిన మినీ మహానాడు కార్యక్రమంలో వెంకటేష్ విష ద్రావకం తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడి విషయం తెలిసిందే. ఈనేపథ్యంలో ఆయన పరిస్థితి విషమించి బెంగళూరులోని ఓ కార్పొరేట్ ఆసుపత్రికి తరలించారు. ఈ నేపథ్యంలో వెంకటేష్ ఆరోగ్య పరిస్థితి విషమించిందని వస్తున్న ఊహాగానాల నేపథ్యంలో ఆయన సోదరుడు శేఖర్ ఓ వీడియోను విడుదల చేశారు. వీడియోలో ఆయన మాట్లాడుతూ వెంకటేష్ చావుబతుకుల్లో ఉన్నాడని.. ఆయన్ని ఎవరూ పట్టించుకోలేదని.. వైద్య ఖర్చులు కూడా లేక ఇబ్బందులు పడుతున్నారనే ప్రచారాలను ఎవరూ నమ్మొద్దన్నారు. తన సోదరుడు ఆర్థిక ఇబ్బందుల కారణంగానే ఆత్మహత్యాయత్నం చేశాడు తప్ప ఎవరినో ఇబ్బందులకు గురి చేయాలని కాదన్నారు. ఘటన జరిగినప్పటి నుంచి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తమకు అండగా నిలిచారన్నారు. ఆసుపత్రికి ఖర్చులన్నీ భరించడంతో పాటు తమకు బెంగళూరులో తిండి, ఉండటానికి సౌకర్యాలు కల్పించారన్నారు. ఇప్పటికే రూ.2.50లక్షల వరకూ ఖర్చు చేశారన్నారు. కానీ కొందరు మాత్రం దీనికి వ్యతిరేకంగా దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. మీరు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో నడుస్తున్న పార్టీకి చెడ్డ పేరు తీసుకురావాలని ఉంటే బయటకు వెళ్లిపోవచ్చు కానీ.. ఇలాంటి చేయడం తగదన్నారు. చివరకు మనుషుల ప్రాణాలతో కూడా రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాకు అన్ని విధాలుగా అండగా ఉన్నారని.. ఆయన రుణం ఎప్పటికీ తీర్చుకోలేమన్నారు.

బాధ్యతలు చేపట్టిన గాండ్లపెంట ఎంపిపి

ప్రజాశక్తి-గాండ్లపెంట

బాధ్యతలు చేపట్టిన ఎంపిపి సోమశేఖర్‌రెడ్డి

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం నూతన ఎంపిపిగా గజ్జల సోమశేఖర్‌రెడ్డి బాధ్యతలు చేపట్టారు. ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతామన్నారు. ప్రధానంగా గ్రామాల్లో తాగునీరు, సీసీ రోడ్లు, డ్రెయినేజీ, తదితర సమస్యలు పరిష్కరిస్తానని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ ఎన్.అమీర్‌బాషా, నాయకులు అప్పిరెడ్డి వెంకటరమణా రెడ్డి, ఉపసర్పంచి బి.లక్ష్మినర్సారెడ్డి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నిరాహార దీక్షలో కూర్చున్న స్వచ్ఛభారత్ కార్మికులు

కొనసాగిన స్వచ్ఛభారత్ కార్మికుల దీక్ష

ప్రజాశక్తి-గాండ్లపెంట

బకాయి వేతనాలు చెల్లించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్మికులు స్థానిక బస్టాప్ వద్ద చేపట్టిన నిరాహార దీక్షలు గురువారం కూడా కొనసాగాయి. శిబిరంలో స్వచ్ఛభారత్ కార్మికుల యూనియన్ మండల అధ్యక్షుడు అక్కులప్ప మాట్లాడుతూ బకాయి వేనతాలు చెల్లించేంత వరకూ నిరాహార దీక్షలు చేపడతామని స్పష్టం చేశారు. అధికారుల నిర్లక్ష్యం వల్లే కార్మికులకు నెల నెలా సక్రమంగా వేతనం అందడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. 4 రోజుల నుంచి పనిలోకి వెళ్లడం లేదని, మండల వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీల్లో పనులు నిలిపివేశామని తెలిపారు. దీక్షా శిబిరంలో సిపిఎం నాయకులు కెకె.రాజారెడ్డి, ఫకృద్దీన్, కార్మికులు అంజి, కదిరప్ప, అనిల్, బాలకృష్ణ, దొడ్డప్ప, గంగన్న, తదితరులు పాల్గొన్నారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేస్తున్న ఎంపి బికె పార్థసాథి

సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

ప్రజాశక్తి-రొద్దం

మండలంలోని ఆర్.మరువపల్లి గ్రామంలోని ఎంపికి చెందిన రైస్ మిల్లులో గురువారం ఎంపి బికె.పార్థసారథి పలువురు లబ్ధిదారులకు సిఎంఆర్ ఎఫ్ చెక్కులు అందజేశారు. వారిలో పరిగి మండలంలోని ఊటుకూరుకు చెందిన ఆదినారాయణ, రొద్దం మండలంలోని తాడంగిపల్లికి చెందిన కురుబ రమేష్, పుట్టపర్తికి చెందిన సాయిగిరీష్, జంగాలపల్లికి చెందిన రామాంజనప్పలకు సిఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన చెక్కులను ఎంపి వారికి అందజేశారు.

గర్భిణులకు అన్నదానం చేస్తున్న గంగరాజు, సేవా సమితి ప్రతినిధులు

గర్భిణులకు అన్నదానం

ప్రజాశక్తి-చిలమత్తూరు

న్యాయవాది గంగరాజు కుమారుడు రిత్విక్, కుమార్తె ప్రగతి జన్మదినం సందర్భంగా గురువారం శ్రీసత్యసాయి సేవా సమితి స్ఫూర్తితో ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణులకు అన్నదానం ఏర్పాటు చేశారు. సేవా సమితి ఆధ్వర్యంలో ఏన్నో ఏళ్లుగా ప్రతి గురువారం గర్భిణులకు భోజనం ఏర్పాటు చేస్తున్నారు. సమితి నిర్వాహకులు గిరీష్‌బాబు, బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ సేవా కార్యక్రమాలకు దాతలు తోడ్పాటు అందించాలని కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ జగన్నాథం, వైద్యులు డా. రామకృష్ణ, కార్యదర్శి రాములునాయక్, అరవిందరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వైసిపి తలుపుల మండల కన్వీనర్‌గా ఫయాజ్ అహ్మద్

ప్రజాశక్తి-తలుపుల

వైసిపి కదిరి నియోజకవర్గ సమన్వయకర్త బిఎస్.మక్బూల్ అహ్మద్ సహకారంతో ఆ పార్టీ మండల కమిటీని ఏర్పాటు చేశారు. అందులో భాగంగా మండలం కన్వీనర్‌గా డిపి ఫయాజ్ అహ్మద్‌ను నియమించారు. దీంతో గురువారం ఫయాజ్ అహ్మద్‌ను పార్టీ మండల నాయకులు శ్యాలువాలు, పూలమాలతో సన్మానించారు. కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి హరి, మండల కార్యదర్శి పతినాయుడు, కార్యవర్గ సభ్యులు టి.గంగాధర్, జావీర్, యునుస్, తదితరులు పాల్గొన్నారు.

వైసిపి మండల కన్వీనర్ డిపి. ఫయాజ్‌అహ్మద్‌ను సన్మానిస్తున్న నాయకులు

RESOLUTION

The Executive committee in its meeting unanimously resolved that the trust by name Sri Shirdi Sai Kshetra Vasavi Annapurna Nithyanna Satram (trust) Was formed with three members namely Sri Grandi Yugandhar (President), Ekali Murali Mohan Rao (General Secretary), Sri Mahamkali Mallikarjun Rao (Treasurer) on 23-01-2008 with Registered No.: 5/BK4/2007 and continued trust functionalities.

Due to General health issue two members of the trust namely Ekali Murali Mohan Rao (General Secretary) was died on 13-06-2021, Sri Mahamkali Mallikarjun Rao (Treasurer) was died on 01-02-2024. Now the complete trust rights devolved on Sri Grandi Yugandhar (President).

The President Sri Grandi Yugandhar has complete rights on trust to withdraw the money or to sell or to purchase the trust properties without an obstructions.

Note: The Death Certificates are enclosed.